10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# నారా లోకేష్‌కు విరాళాల చెక్కు అందజేత

**:దాతలను ప్రోత్సహించిన ఎమ్మెల్యే ఇంటూరి ను అభినందించిన లోకేష్**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ వరద బాధితుల కోసం, కందుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు విరాళంగా ఇచ్చిన 8,11,063 రూపాయలను చెక్కు రూపంలో లోకేష్ కి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను, వారిని ప్రోత్సహించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావును లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. విపత్తులు వచ్చిన పరిస్థితుల్లో అందరం బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధితో బాధితులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చిందని అన్నారు. విరాళాలు ఇచ్చిన ప్రతి దాతకు ప్రభుత్వం తరపున, తన తరపున ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలియచేయాలని లోకేష్, నాగేశ్వరరావుకు సూచించారు.

# చంద్రన్న 100 రోజుల పాలనకు వందనం

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**





**దర్శి,పెన్ పవర్, సెప్టెంబర్ 18**

కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా మన తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపట్టారు. పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల కోలాహలాల మధ్య బుధవారం సాయంత్రం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన 100ఖ రోజు పాలనలో ప్రజల కోసం, ఇచ్చిన మాట కోసం 100 అద్భుతమైన సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు ని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కొనియాడారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మన ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , యువ నాయకులు ఐటీ శాఖ మాత్యులు లోకేష్ బాబు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, వంద రోజులలో కూటమి ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపిందని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి ముండ్లమూరు మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు , దొనకొండ మండల అధ్యక్షుడు శివ కోటేశ్వరరావు , కురిచేడు మండల అధ్యక్షుడు నెమలయ్య , పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు గారు వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చిల్లర గాళ్లకు ఏం తెలుసు.... జర్నలిస్ట్ విలువ

**మొన్నటి వరకు.... వాడు చెప్పిందే వేదం... వాడు చేసిందే శాసనం... -పత్రిక పేరు అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లు మండలంలో దందా...!**

**పెన్ పవర్ వరుస సంచలన కథనాలు ఇవ్వడం యెల్లో బ్యాచ్ కు మైండ్ బ్లాంక్**

**-ఆ పత్రిక విలేకరి నెలవారి మామూళ్లకు గండి కొంటింది పెన్ పవర్**

**గడ్డి తినడానికి అలవాటు పడిన చిల్లర గాళ్లకు తోకలుబూ కట్ చేసింది పెన్ పవర్**

**గతి లేని పరిస్థితుల్లో పెన్ పవర్ విలేఖరిపై యెల్లో బ్యాచ్ దగ్గర బురద జల్లేందుకు యత్నం**

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 18**

వివరాల్లోకి వెళితే... ప్రజల కోసం.. ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఏర్పడ్డ పార్టీలు కాల క్రమేణా పత్రికలు పెట్టి మరీ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆ పార్టీ, పత్రిక... ప్రజా సమస్యలపై పోరాడే తత్వం, భావజాలం ఉన్న కార్యకర్త లనే కాల క్రమేణా విలేకర్లు గా నియమిస్తారు. కాని ఆ భావజాలం ఉన్న పత్రికను అడ్డం పెట్టుకొని ఓ వ్యక్తి మండల స్థాయి లో విలేకరి ముసుగులో ఉంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కొంతమంది వ్యక్తులకు కొమ్ము కాస్తూ, నెల వారీ మామూళ్ళకు అలవాటు పడి..? ఓ పత్రికకు సంబంధించిన ఆ మండల విలేఖరి అక్రమాలను ప్రశ్నించడం పోయి..! అవినీతి, అక్రమాలకు అండగా ఉండటమే కాకుండా... నేడు నిజాలను నిర్భయంగా రాస్తూ... చీకటి దంధాలను బట్టబయలు చేస్తూ... అవినీతి పరుల ఆగడాలను ప్రశ్నిస్తున్న పెన్ పవర్ విలేఖరిని తప్పు దొవలో పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నేడు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అందిస్తున్న పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం అందడం లేదని వచ్చిన ఆరోపణలు పై విచారణ చేసి వార్త లు రాసిన పెన్ పవర్ విలేఖరి పై వాస్తవాలు తెలుసుకోకుండా... తప్పుడు కథనాలు రాశారనీ ఏర్రతోలు బ్యాచ్ దగ్గర నిందలు వేసిన బెంచిపై గ్లాసు మేట్ ... వాడి విజ్ఞతకే వదిలేస్తున్నాం... అసలు వాస్తవం ఏం జరిగింది అన్న విషయం పై విచారణ లేకుండా తప్పు చేసిన వారి మాటలే పరిగణలోకి తీసుకుని నిజాలు తెలుసుకోకుండా... అవినీతి పరులకు అండగా నిలవడం ఆ విలేఖరి కే చెల్లింది.... అసలు మండలంలో ఆ విలేఖరి చేస్తున్నా... కనీసం పత్రిక పేరు చెప్పుకోలేని ఆ విలేకరి కి పక్కవారి నిందలు వేయడం సిగ్గు చేటు... పక్క వాళ్ళపై నిందలు, అబద్ధాలు చెప్పి గ్లాస్ మేట్ దగ్గర హీరోయిజం అనిపించుకోవాలనే వాడి వక్ర బుద్ధి చెప్పనవసరం లేదు... దమ్ము ధైర్యం ఉంటే విలేఖరి అని చెప్పుకుని, తిరిగే వాడివి నిజాలను నిర్భయంగా రాయడం నేర్చుకో... క్షేత్ర స్థాయిలోకి దిగి నిజా నిజాలు తెలుసుకుంటే మంచిది... లేదంటే ఇప్పటికే ఉన్న పేరు కాస్తా గోవిందా...! మండలం లో జరుగుతున్న విషయాలు విచారిస్తే వాస్తవాలు ఏంటో వారికే



తెలుస్తుంది. పెన్ పవర్ లో వచ్చిన కథనం పై ఉన్నతాధికారులు బుజాలు తుడుముకోవడం జరిగింది... ఆ విషయం వదిలేసి అక్రమార్కులకు వంత పాడుతూ.... ఏదో సామెత చెప్పినట్టు ( నిత్యం పరుగెడుతున్న ఒక గుర్రాన్ని కుర్చీ కి కట్టేసి రోజు ఇంత గడ్డి పడేస్తే ఆ గడ్డి తినుకుంటు... చివరకు తన మనుగడ మర్చిపోయింది ఆ గుర్రం... టైం కి ఆ గడ్డి తినడానికి అలవాటు పడిపోయిన గుర్రం కుర్చీ కి కట్టేసిన కట్లు విప్పేసిన అక్కడే ఉండి టైం కు వేసే ఆ నాలుగు గడ్డి పరకలు కోసం తన మేధస్సును పక్కన పెట్టింది అంటే చివరకు ఇందులో నీతి ఏమిటో మీకే అర్థం అయ్యిందా..!) , ఇక్కడ ఒకటి తెలుసుకోవాలి, ఒక బాధ్యత గల విలేఖరి తను ఎవరితో మాట్లాడిన ఆ డిస్కషన్ స్మార్ట్ ఫోన్లో రికార్డ్ అవుతుందన్న విషయం తెలుసా...! లేక ఇంకా కీ పాడ్ ఫోన్ల కాలం లోనే ఇంకా ఉన్నారా...? మరి ఆ పత్రికలో ఆ వార్త ఎందుకు రాలేదు.. సదరు విలేఖరి కి విషయ పరిజ్ఞానం లేకుండా ఎలాంటి విషయం తెలుసుకోకుండా ఉన్నారా ..? పత్రిక విలేకరిగా పనిచేస్తున్నావా..? లేకపోతే పత్రిక అనే పేరును అడ్డం పెట్టుకోని దోచుకుంటున్నావా...! నెల వారీ మామూళ్లు, వార్షిక చందాలు అంటూ పెన్ పవర్ కూడా నీలో విలీనం కావాలా.. ? అవినీతి అక్రమార్కుల దగ్గర నుండి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్న వ్యక్తులకు జర్నలిజం అంటే ఏం తెలుస్తుంది. ఎవరో కొందరు విలేకరులు అక్రమార్కులతో చేతులు కలిపారని మిగిలిన వారిని కూడా వారి బాటలో నడవమంటే ఎలా.. ? ఇలా వాస్తవం ఏంటో తెలుసుకోకుండా, నేడు జర్నలిస్టు విలువలు కోల్పోయే పరిస్థితి కనపడుతుంది... ఇప్పటికైనా ఆ పత్రికా యాజమాన్యం అలాంటి మండల స్థాయి విలేకర్ల పై ఓ కన్నేసి ఉంచుకోండి... లేదంటే చెప్పండి... మా పని మమ్మల్ని చేసుకొనివ్వని.. ఇలాంటి ఎర్రతోలు కప్పుకుని, శవాలపై చిల్లర ఏరుకునే... చిల్లర బ్యాచ్ గాళ్లను ఏరి పారెస్తాం...

## వరద బాధితుల సహాయార్థం

# 4.5 లక్షల విరాళాలు









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో... విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు విరాళాలు అందిస్తున్నారు. కందుకూరులోని ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల మేనేజ్ మెంట్, టీచర్లు, విద్యార్థులు కలిపి 2,76,063 రూపాయలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి బుధవారం అందజేశారు. కొంతమంది విద్యార్థులు తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ వివరించగా... ఆ చిన్నారులను ఎమ్మెల్యే పలకరించి మాట్లాడి ప్రత్యేకంగా అభినందించారు. గుర్రంవారిపాలెంకు చెందిన టిడిపి నాయకుడు దామా వెంకటేశ్వర్లు లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. అలాగే కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రామాల వెంకటకృష్ణారెడ్డి 50వేలు, కందుకూరు పట్టణానికి చెందిన సత్యసాయి జ్యుయెలర్స్ అధినేత కాకుమాని ప్రవీణ్ కుమార్ 25 వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మనసుతో వరద బాధితులకు సాయమందిస్తున్న దాతలందరికీ అభినందనలు తెలిపారు. బాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ పరిహారం ప్రకటించి వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకునే వ్యక్తి ముఖ్యమంత్రి కావడం, మన రాష్ట్రానికి గొప్పవరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, బెజవాడ నరేంద్ర, డీన్ మందలపు రామారావు, ప్రిన్సిపల్స్ నజీర్, మల్లికార్జున, ఇంకా ఉపాధ్యాయ సిబ్బంది, ఆర్యవైశ్య ప్రముఖులు మురారి శెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు, కోట కిషోర్, గొత్తుల బాలాజీ, పువ్వాడి నరసింగరావు, తాతా లక్ష్మీనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, చలంచర్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైసీపీకి భారీ షాక్

**వైసీపీకి బాలినేని రాజీనామా**

**జిల్లాలో టిడిపిని అడ్రస్ లేకుండా**

**చేస్తానన్న బాలినేని రాజీనామా కలకలం**

**పవన్ కళ్యాణ్ తో భేటీ కానున్న బాలినేని**

**జనసేనలోకి బాలినేని..?**

**ఎన్నికల నుండే అసంతృప్తిగా ఉన్న బాలినేని**

**ఇప్పటికే టిడిపి వశమైన కార్పొరేషన్**

**జిల్లా పరిషత్ పై టిడిపి గురి**

**అయోమయంలో వైసీపీ క్యాడర్**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 18**

జగన్మోహన్ రెడ్డి సమీప బంధువు,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసుల రెడ్డి (వాసు) వైకాపాకు చేసిన రాజీనామా జిల్లాలో కలకలం రేపింది. రాజీనామా లేఖను కూడా బాలినేని జగన్మోహన్ రెడ్డికి పంపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో గురువారం బాలినేని విజయవాడలో భేటీ కానునట్లు సమాచారం. త్వరలో బాలినేని జనసేన తీర్థం పుచ్చుకొనున్నట్లు తెలిసింది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుతో బాలినేని మంతనాలు జరిపినట్లు సమాచారం. ఎన్నికల నుండే వైసీపీపై అసంతృప్తిగా ఉన్న బాలినేని ఆ సమయంలో పార్టీ మారతారని పుకార్లు వినిపించాయి. ఎన్నికల ముందే నెల్లూరు జిల్లాలో పెద్దా రెడ్లు తిరుగుబాటు జెండా ఎగరవేయడంతో రాష్ట్రంలో సంచలనం రేగింది. సొంత సామాజిక వర్గ నేతలే జగన్ పై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. దీంతో అప్రమత్తమైన వైసీపీ అధిష్టానం బాలినేని శ్రీనివాసులు రెడ్డితో మంతనాలు జరిపారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కొనసాగించాలని బాలినేని కోరిన వైసీపీ అధిష్టానం వెనుకపోవడంతో ఆ సమయంలో అధిష్టానం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఆ సమయంలోనే పార్టీ మారతారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఎన్నికల ముందే నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి జగన్ నియంత్రత్వ పోకడలు నచ్చక వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ఒక్కసారిగా 2019లో నెల్లూరు జిల్లాలో అన్ని సీట్లు కైవసం చేసుకున్న వైసిపికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ప్రకాశం జిల్లాలో మాగుంట కు ఎంపీ టిక్కెట్టు ఇచ్చే ప్రసక్తే లేదని జగన్ అనడంతో బాలినేని ఎంత ప్రయత్నించినా జగన్ వినలేదు. ఆ దశలోనే బాలినేని టిడిపి కానీ జనసేనలో గాని చేరుతారని పుకార్లు వినిపించాయి. మరోవైపు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒంగోలు ఎంపీ టికెట్ కేటాయింపు పై బాలినేని బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ దశలో బాలినేని జగన్మోహన్ రెడ్డిని ఎన్నిసార్లు ప్రయత్నించిన తన నిర్ణయం మార్చుకోకపోవడంతో బాలినేని అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో బాలినేని దామచర్ల జనార్దన్ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. వైసిపి అధిష్టాన నిర్ణయాల వల్లే తామంత ఓడిపోయామని బాలినేని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు మంత్రిగా ఉన్న బాలినేని మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి తీసివేయడంతో బహిరంగంగానే వైసీపీపై విమర్శలు చేశారు. జగన్మోహన్ రెడ్డి కోసం గతంలో తన మంత్రి పదవి వదులుకొని అతని వెంట వస్తే తన మంత్రివర్గం నుంచి తప్పించడం పై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో ప్రకాశం జిల్లాలో కేవలం ఎర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాత్రమే గెలుపొందారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలకే బాలినేని శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చేయడంతో జిల్లాలో ముఖ్యంగా వైసీపీలో కలకలం రేగింది. అయితే ఎన్నికలకు ముందు దామచర్ల జనార్ధన్ కు, బాలినేని శ్రీనివాసులు రెడ్డికి తీవ్రస్థాయిలో కోల్డ్ వార్ నడిచింది. ఆ దశలో నేను తలుచుకుంటే ప్రకాశం జిల్లాలో 100 రోజులలో టిడిపిని భూస్థాపితం చేస్తానని బాలినేని బహిరంగంగా ప్రకటించారు. అయితే ఓటమి చెందిన 100 రోజుల లోపే వైసీపీకి బాలినేని రాజీనామా చేయడం జిల్లాలో సంచలనం రేపింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దామచర్ల జనార్ధన్, మాగుంట శ్రీనివాసరెడ్డి చొరవతో ఒంగోలు కార్పొరేషన్ ను కైవసం చేసుకున్నారు. ఈ పరిస్థితులలో బాలినేని రాజీనామాతోజిల్లాలో వైసీపీ కకావికలమైందనే చెప్పవచ్చు. గ్రామ, మండల నియోజకవర్గ స్థాయి నేతలు ఎవరికివారే యమునా ఉన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో పార్టీ క్యాడర్ ను ఒక త్రాటిపై నడిపించే నేతలే కరువయ్యారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయములో పార్టీ క్యాడర్ ను పూర్తిగా విస్మరించడంతో ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకున్నారు. దీంతోపాటు జిల్లాలో ఎమ్మెల్యే అభ్యర్థులకు ట్రాన్స్ఫర్లు పెట్టడంతో పార్టీ పూర్తిస్థాయిలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒంగోలు కార్పొరేషన్ పై టిడిపి జెండా ఎగరవేసి జిల్లా పరిషత్ పై టిడిపి జెండా ఎగురవేయాలని నేతలు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. మొత్తం మీద జిల్లాలో వైసీపీ పరిస్థితి దయనీయంగా మారింది. రాష్ట్రంలో వైసిపి అతి ఘోరంగా ఓటమి పాలు కావడంతో నాయకులు కార్యకర్తలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకులను విస్మరించి నియంతృత్వ నిర్ణయాల వల్లే వైసీపీ ఘోర ఓటమి చెందిందని నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. పార్టీ క్యాడర్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. జిల్లాలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తూ పార్టీ పురోగతిపై దృష్టి పెట్టారు. మిగిలిన నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్చార్జిలు ఎక్కడ కూడా కనబడకపోవడంతో నాయకులు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమం అభివృద్ధి అంటూ కేవలం బటన్ నొక్కుతూ నాయకులను విస్మరించి వాలంటీర్లకు పెద్దపీట వేయడం వైసిపి ఓటమికి ఒక కారణంగా నాయకులు చెబుతున్నారు. దీంతో నాయకులు ఎన్నికల సమయంలో మొఖం చాటు వేయడంతో ఫలితాలు కూడా తారుమారయ్యాయని నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. మరోవైపు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు 2019లో ఒంగోలు ఎంపీగా ఓటమి చూసిన తర్వాత జరిగిన పరిణామాలతో జగన్మోహన్ రెడ్డితో భేటీ అయి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే రాఘవరావు కు జగన్మోహన్ రెడ్డి ఎలాంటి పదవులు ఇవ్వకపోవడంతో వైసిపి పట్ల అసంతృప్తిగానే ఉన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రాఘవరావు భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సమయంలో రాఘవరావు కూడా టిడిపిలోకి చేరడానికి లైన్ క్లియర్ అయినట్లుగా సమాచారం.

# ఖాతాదారుల సేవలో కొమరోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఖాతాదారులే బ్యాంకుకు మూల స్తంభాలు.
ఖాతాదారుల అభివృద్ధిని
కోరుకునేది యూనియన్ బ్యాంకు.
మెరుగైన సేవలు అందిస్తూ ఖాతాదారుల
మన్నన పొందుతున్న బ్యాంకు.
సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లకు
ప్రత్యేక స్కీములు అమలు.
కొమరోలు యూనియన్ బ్యాంకు
బ్రాంచ్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్.
కొమరోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్
ఇండియా సేవలు సంతృప్తికరం.
బ్యాంకు మేనేజర్ సిబ్బంది
సేవలు మరువరానివి.
సీనియర్ సిటిజెన్లు పెన్షనర్లు,
ఖాతాదారుల ప్రశంసలు.
సీనియర్ సిటిజన్ల కు,
పెన్షనర్లకు బిపి షుగర్ వైద్య పరీక్షలు.









**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 18**

కొమరోలు లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సేవయే పరమార్థంగా భావించి మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నదని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం కొమరోలులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెన్షనర్ల సీనియర్ సిటిజనులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి బ్యాంకు మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ అధ్యక్షత వహించగా, సీనియర్ పెన్షనర్లు వెంకటస్వామి ,ఎన్ పెద్ద సుబ్బరాయుడు ,వెంగళరెడ్డి, వెంగయ్య చౌదరి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ అంబారపు పీరయ్య స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ తమ యూనియన్ బ్యాంకు ఖాతాదారుల సేవకి ప్రాధాన్యత ఇస్తూ వారికి మెరుగైన సేవలు అందిస్తూ వారి అభివృద్ధి తోడ్పాటు అందిస్తున్నదని తెలిపారు. బ్యాంకు ఖాతాదారుల అభివృద్ధిని కోరుకుంటూ వారికి కొత్త కొత్త పథకాలను అందిస్తున్నదని చెప్పారు. దేశంలో గల బ్యాంకులలో యూనియన్ బ్యాంక్ పెద్ద బ్యాంకులలో ఒకటిగా నిలిచి నాలుగో స్థానం పొందిందని వివరించారు. దేశవ్యాప్తంగా యూనియన్ బ్యాంకు లో 8,400 శాఖలు పనిచేస్తున్నాయని ,వాటిలో 22 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు .పెన్షనర్లు మూడు కోట్ల 60 లక్షల మంది ఉంటూ ప్రతినెల బ్యాంకు ద్వారా పెన్షన్ సౌకర్యం పొందుతున్నారని వివరించారు .పెన్షనర్ల కొరకు ప్రత్యేకంగా భవిష్య నిధి పథకాన్ని ఏర్పాటు చేశారని ,అంతేగాక పెన్షనర్లకు పెన్షన్ రుణాలు, అందిస్తున్నామని సదరు రుణాల మంజూరుకు ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు ఉన్నదని ,అంతేకాక వెహికల్ లోన్, ఎడ్యుకేషన్ లోన్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. సమృద్ధి యోజన పథకం ద్వారా సీనియర్ సిటిజనులకు డిపాజిట్ లపై 7.5%, ,80 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు 8.15% వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు .తమ బ్యాంకు హౌసింగ్ రుణాలు , మహిళా పెన్షనర్ల కు రుణాలు ,యూనియన్ సమృద్ధి యోజన పథకం, తదితర మెరుగైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని అన్నారు. విదేశీ చదువు కొరకు 40 లక్షల రూపాయల వరకు ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నామని ,కొమరోలులో ఇద్దరికీ విదేశీ చదువు కోసం 40 లక్షల చొప్పున రుణాలు మంజూరు చేశామని ఆయన వివరించారు.కావున ఖాతాదారులు కూడా బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములై, విరివిగా డిపాజిట్లు చేస్తూ, చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీనియర్ పెన్షనర్ రిటైర్డ్ సైనిక ఉద్యోగి వెంకటస్వామి మాట్లాడుతూ, కొమరోలు లోని యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నదని, ముఖ్యంగా అబ్దుల్ ఫరూఖ్ మేనేజర్ గా వచ్చిన తర్వాత నుంచి ఇంకా సేవలు మెరుగుపరిచారని ,ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు. మరో సీనియర్ పెన్షనర్ నాదెళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నదని అంటూ, బ్యాంకు అభివృద్ధికి తాము తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఖాతాదారులు కూడా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్ నెంబర్లు, ఏటీఎం కార్డు పిన్ నెంబర్లు, ఓటీపీ నెంబర్లు చెప్పవద్దని తద్వారా సైబర్ నేరాల నుంచి తప్పించుకోవచ్చు అని ఆయన తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయిని సీనియర్ పెన్షనర్ జి దానమ్మ మాట్లాడుతూ బ్యాంకులో సిబ్బంది సమన్వయంగా పనిచేస్తూ బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారుల సేవకు కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో సమావేశానికి హాజరైన సీనియర్ సిటిజెన్లు సీనియర్ పెన్షనర్లకు షుగర్ బీపీ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు వెంకటస్వామి ,పెద్ద సుబ్బరాయుడు ,వెంగల్ రెడ్డి జి దానమ్మ లను బ్యాంకు మేనేజర్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫరూక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్లు అంబారపు పీరయ్య, జి ఇంద్ర కుమార్ ,ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ పాటిల్, క్యాషియర్ పి గణేష్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది వెంకటయ్య, వెంకటేశ్వర్లు, పలువురు మహిళా పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.


## సూదనగుంట గ్రామంలో స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమాలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండలంలోని శోధన గుంట గ్రామంలో బుధవారం నాడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధపు కార్యక్రమాలను చేపట్టారు ఈ సందర్భంగా ఈవో ఆర్ డి పీవీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు తమ ఇండ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఎందువల్ల వ్యాధులను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు టీ జయరామిరెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు వాసి చింతా శ్రీకాంత్ వరద బాధితులకు లక్ష రూపాయల విరాళం



**పెన్ పవర్ ,సెప్టెంబర్ 18, అద్దంకి**

పేదలకు సహాయం చేయడంలో ఆ కుటుంబ సభ్యులు ముందుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ నగరం నీట మునగడంతో తమ వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల చెక్కును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు బుధవారం అందించారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన చింతా శ్రీకాంత్ పోలాండ్ దేశంలో వ్యాపార నిమిత్తం ఉంటున్నాడు. కురిసిన వర్షానికి విజయవాడ నగరంలో వరదల్లో చిక్కుకున్న ప్రజానీకానికి తమ వంతు సహాయంగా అందించాలని దృక్పథంతో ఒక లక్ష రూపాయల చెక్కును తన సోదరుడైన మాజీ సొసైటీ అధ్యక్షులు చింత శ్రీధర్ బాబు ద్వారా పంపించడంతో బుధవారం రాజధాని ప్రాంతమైన రాష్ట్ర సచివాలయంలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వరద బాధితుల విరాళంగా లక్ష రూపాయల చెక్కును అందించారు. ఇంతే కాకుండా చింత శ్రీకాంత్ రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న తరుణంలో భారతీయులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని సోదరుడైన చింత శ్రీధర్ బాబు తెలిపారు. తన తాతగారైన చింత ఆదినారాయణ గ్రామ మనసబుగా, వెల్లలచెరువు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా సుదీర్ఘకాలంగా పనిచేసే ప్రజల మన్నలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, చింతా వెంకయ్య తదితరులు ఉన్నారు.

## ప్రాజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 18:**

ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా భావిస్తున్నాను - బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోంది.గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని వారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు.పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత,విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ఏం.ఆర్.ఓ శ్రీదేవి ఎం.పి.డి.ఓ పులి శరత్,బాపట్ల మండలం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ఇరిగేషన్ డి.ఈ రమణ మూర్తి,ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 18:**

గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించడానికి ఆ దేవదేవుడు నిరంతరం ప్రజలకు చల్లని ఆశీస్సులు అందించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం నరాలశెట్టివారిపాలెం జనసేన యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి వద్ద ఆయన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా యువత కనక తప్పెట్లతో అన్నం సతీష్ ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి వచ్చే వినాయక చవితి పండుగను చిన్న,పెద్ద అనే భేదం లేకుండా అందరూ కలిసి ఎంతో ఉత్సాహంగా జరుపుకునే వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంప్రదాయ బద్ధంగా వస్తుందన్నారు. అనేక రోజులపాటు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు అందించి గంగమ్మ ఒడిలోకి విఘ్నేశ్వరుడిని చేర్చే సమయంలో యువకులు పెద్దలు జాగ్రత్తలు పాటించి నిమజ్జనం చేయాలని సూచనలు చేశారు. అనంతరం అన్నం సతీష్ ప్రభాకర్ ను,యార్లగడ్డ లక్ష్మీనారాయణను, నరాలశెట్టి ప్రకాష్ ను గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.

## సిబార్ సౌజన్యంతో దంత వైద్యశిబిరం





**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 18:**

మండల కేంద్రమైన భ ట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, తక్కెళ్ళపాడు- గుంటూరు వారి సౌజన్యంతో కె శ్రీనివాసరావు సహకారంతో బుధవారం దంత వైద్యశిబిరం నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులందరి కి పరీక్షలు చేసి దంతలోపాలు ఉన్న వారిని గుర్తించి తగు సూచనల చేశారు. ప్రొఫెసర్ జె.దేవకి డాక్టర్.ఎం.సృజన, డాక్టర్.కావ్యశ్రావణ డాక్టర్. ఉజ్వల, 15 మంది దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల కారస్పాండెంట్ పి. మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, సిహెచ్ వి. ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో సమస్య-పరిష్కారం చర్చావేదిక నిర్వహించగా,ఎస్ ఎం సి చైర్మన్ సుగుణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వి. సుబ్బారావు,అనూల్ హక్, కె.కోటేశ్వరమ్మ, గీతామహలక్ష్మీ,పల్లవి, థెరిస్సా,రమ్య మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొదిలిలో బంగారు పతకాల విజేతకు ఘన సన్మానం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

అంతర్జాతీయ స్థాయిలో ఇటీవల జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో మూడు బంగారు పథకాలు సాధించి, భారతదేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో పెంపొందించిన జి శ్రీనివాసరావుకు బుధవారం నాడు పొదిలిలో ఘన సన్మానం జరిగింది స్థానిక వివేకానంద విద్యాసంస్థల అధినేతలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లు తమ కళాశాలలో శ్రీనివాసరావును చాలువా, పూలదండతో ఘనంగా సన్మానించి, పదివేల రూపాయల నగదును అందజేశారు భవిష్యత్తులో కూడా శ్రీనివాసరావు మరిన్ని పత కాలు సాధించి, భారతదేశ పరువు ప్రతిష్టలను మరింతగా పెంచాలని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లో ఆకాంక్షించారు సన్మాన గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు సన్మానించి ఆర్థిక సాయం అందించినందుకు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వి కుమార్, బండి అశోక్, ఎద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల భవన నిర్మాణం





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

సమాజాభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తిస్తూ పేద కుటుంబాలకు తమ వంతు సాయం అందిస్తూ అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విద్యాభివృద్ధి వైపు తన దృష్టి సారిస్తుంది అందులో భాగంగా పట్టణ శివారులోని అన్ని విధాల వెనకబడిన ప్రాంతమైన శ్రీపతి నగర్ లో పాఠశాల ఏర్పాటు కోసం అవసరమైన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాఠశాల భవన నిర్మాణంలో భాగంగా బుధవారం నాడు భవనానికి స్లాబ్ నిర్మాణం చేపట్టారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని భవన నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, ఎం ఆర్ పి కుమార్, మానవతా సేవా సంస్థ సభ్యులు కాటూరి వెంకటనారాయణ బాబు, చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి బండి అశోక్, అప్పల సత్యం, శ్రీకాంత్, పి సుబ్బారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల దాతృత్వం

## వరద బాధితులకు 2.76 లక్షల భారీ విరాళం









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18**

ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థలు దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయం అందించాలన్న ఉద్దేశ్యంలో భాగంగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్య సిబ్బంది భారీ విరాళాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని కలిసి వరద బాధితుల సహాయార్థం యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల సహాయ సహకారాలతో 2.76 లక్షల రూపాయల చెక్కు ను విరాళం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు ,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంలో పేద, మధ్య తరగతి విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చి దిద్దుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ మంచి పేరు సంపాదించుకున్న బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థ లు సామాజిక సేవలో కూడా ముందుండటం గర్వకారణమన్నారు. వరద బాధితుల కోసం ఇప్పటిదాకా నగదు, వస్తు రూపంలో సహాయ అందించిన నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు చెందిన దాతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రకాశం విద్యార్థుల దాతృత్వం

### విద్యార్థుల పి.ఇ.సి అకౌంట్ నుండి లక్ష రూపాయలు బదిలీ





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. కాలేజీ యాజమాన్యం రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిధుల సేకరణలో భాగంగా ఇటీవల లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చింది.దీని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులు గత 4-5 రోజుల్లో లక్ష రూపాయలు వసూలు చేసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ పి.ఇ.సి ఫౌండేషన్ తరపున ఈనాడు వరద బాధితుల అకౌంట్ కు బదిలీ చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో కూడా విద్యార్థుల ఫౌండేషన్ తరపున ఎంతోమంది పేద విద్యార్థులకు,పేదలకు విద్య,వైద్య సహాయానికి నిధులు అందించారని ఆయన గుర్తు చేశారు.

# స్వచ్ఛత రన్స్‌లో సైకిల్ రన్ చేపట్టిన ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు





**పలమనేరు సెప్టెంబరు 18 (పెన్ పవర్):**

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛత హైసేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులచే సైకిల్ రన్స్ లో భాగంగా సైకిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాలలో నీటి నిల్వలు ఉంటేనే దోమల ఉత్పత్తి అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అలాంటి ప్రాంతాలను గుర్తించి మున్సిపల్ కార్మికుల సహకారంతో పూర్తిగా శుభ్రపరిచి బ్లీచింగ్ చేయించారు. అలాగే పారిశుధ్య కార్మికులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స చేసేందుకు యూ.పీ.హెచ్.సీ. వైద్యుల చేత పారిశుధ్య కార్మికులకు తగిన శిక్షణ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అసిస్టెంట్ ఇంజనీర్ లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18**

ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని మోపాడు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అలోచన బాగున్నా, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని చెప్పారు. నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. కావున పర్యావరణాన్ని రక్షించి భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా పచ్చదనమే పరిశుభ్రంగా గ్రామాలు వెల్లివిరియాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ కృష్ణమోహన్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు వైసీపీ నేతలతో సమావేశమైన జగన్



**కందుకూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లా పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ ఓటమి గల కారణాలు, పార్టీ పురోభివృద్ధిపై చర్చించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ కార్యకర్తలకు అండగా ఉండాలని, వారికి భరోసా కల్పించాలని జగన్ దిశ నిర్దేశం చేశారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు పై హర్షం...

**ఐదేళ్ల పాలనలో బీసీలకు ద్రోహం చేసిన జగన్**

**కూటమి ప్రభుత్వంలోనే బీసీ అభ్యున్నతి**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబరు 18**

రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకుంటుందని, పనిచేసే ప్రభుత్వానికి, మాటల ప్రభుత్వానికి తేడా ఇదేనని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. బీసీల్లోని 139 కులాలవారికి ప్రభుత్వలబ్ధి అందేలా 56 బీసీ కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించటం బీసీలు ఆర్థికంగా మరింత బలోపేతం అవ్వడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ అన్ని కులాలకు న్యాయం చేయటానికి. చిన్నా పెద్దా అన్ని కులాలకు తగిన నిధులు ఇచ్చి వారిని ఆదుకోవటానికి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలకు సమ ప్రాతినిధ్యం కల్పించటానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడించారు.

# ముఖ్యమంత్రి బాబు,ఉపముఖ్యమంత్రి పవన్ దృష్టికి గిద్దలూరు సమస్యలు

**ముత్తు ముల ఆశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డ, నియోజకవర్గంలోని పలు అంశాలను చంద్రబాబు బాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పలు సమస్యలను వారికీ విన్నవించి గ్రామాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానని హామీ ఇచినట్లు ఆశోక్ రెడ్డి తెలిపారు.

## టీచర్ ట్రైనింగ్ సెంటర్లను సందర్శించిన

# విద్యాశాఖాధికారిని లీలారాణి

**పలమనేరు సెప్టెంబరు 18,(పెన్ పవర్):**

మండలంలో జరుగుతున్న సిఆర్సి సెంటర్లను మరియు సబ్జెక్టు సి.ఆర్.సి సెంటర్లు జరుగుతున్న పట్టణ బాలికోన్నత పాఠశాల నందు సోషల్ సబ్జెక్టును ఉర్దూ ఉన్నత పాఠశాల ఉర్దూ ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు మరియు ఉర్దూ ప్రైమరీ సి.ఆర్.సి సెంటర్లను బుధవారం ఎమ్.ఈ.ఓ లీలారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల శిక్షణను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం అనేది ఉపాధ్యాయులను సాంకేతికతలు మరియు ఆధునిక బోధన వ్యూహాలతో సన్నద్ధం చేసే కార్యక్రమం అన్నారు. ఇది విద్యార్థులందరూ నేర్చుకుంటారని మరియు ప్రయోజనం పొందేలా ఉపాధ్యాయులు వారి విద్యార్థులతో మెరుగ్గా కనెక్ట్ అవ్వడానికి, నిర్వహించడానికి మరియు బోధించడానికి ఈ శిక్షణ సహాయ పడుతుందని ఆమె అన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 18**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పలు షాప్ ఓపెనింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణంలోని సత్యనారాయణ స్వామి గుడి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ హబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. వినియోగదారుల ఆధరాభిమానాలు చూరగొనాలని షాప్ యజమానులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం పట్టణంలోని జమున కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వగృహ ఫ్రూట్స్ షాప్ ను ఎమ్మెల్యే, దివాకర్ ప్రారంభించారు.వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని వారు ఆకాంక్షించారు. పట్టణంలోని బిపిఎస్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య,తీరువిది ప్రసాద్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో బంగారు పతకాల విజేతకు ఘన సన్మానం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని మూడు బంగారు పథకాలు సాధించడంతోపాటు భారత దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంపొందించిన జి శ్రీనివాసరావుకు బుధవారం నాడు పొదిలిలో ఘన సన్మానం జరిగింది స్థానిక వివేకానంద విద్యాసంస్థల అధినేతలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లు తమ కళాశాలలో శ్రీనివాసరావును శాలువా, పూలదండతో సన్మానించి, తమ అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో కూడా శ్రీనివాసరావు మరిన్ని పథకాలు సాధించి భారత దేశ పరువు ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లు ఆకాంక్షించారు తనకు జరిగిన సన్మానానికి బంగారు పతకాల విజేత శ్రీనివాసరావు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంవి కుమార్, బండి అశోక్, ఎద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 18**

కావలి మండల స్థాయి ఎస్ జి ఎస్ సెలక్షన్స్ పోటీలు జిల్లా పరిషత్ గ్రౌండ్ నందు ఎస్ జి ఎఫ్ కావలి నియోజకవర్గ కన్వీనర్ పి చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమయ్యాయి ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, జిల్లా పరిషత్ స్కూల్ హెచ్ఎం ఏబీ నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ , ఖో ఖో షటిల్ బ్యాట్మింటన్ యోగ అథ్లెటిక్స్ పోటీలు బుధవారం, గురువారం, జడ్పీ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో గెలుపొందిన టీంమ్ లను మండల టీంమ్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీటీలు హర్ష, మురళి, కబడి శీను, కోటయ్య, శివకుమార్ రెడ్డి, రాజ్యలక్ష్మి, చంద్రిక, రమాదేవి, పల్లవి, నరసింహరావు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ గా బాధ్యతలు స్వీకరణ కే. మల్లికార్జున.

**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 18 :**




కంభం సీఐ గా కే. మల్లికార్జున బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు .ఇక్కడ పనిచేస్తున్న సిఐ రామకోటయ్యను గిద్దలూరు కు బదిలీ చేశారు . బాధ్యతలు తీసుకున్న అనంతరం సీఐ కె మల్లికార్జున మాట్లాడుతూ పేకాట ప్రత్యేకంగా నిఘా ఉంచుతానని తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై నిరంతర పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. అలాగే మాదగద్రవ్యాలు గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉంటామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు ప్రజా సమస్యలపై స్వయంగా సంప్రదించవచ్చని తెలిపారు.

# ఇసుక కొరతపై భవన నిర్మాణ కార్మికులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

ఇసుకను సరిపడేంత అందించి భవన నిర్మాణ కార్మికుల ఉపాధికి భద్రత కల్పించాలని,సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద భవనిర్మాణ కార్మిక సంఘం ధర్నా చేసి అనంతరం గిద్దలూరు తహాశిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుక పాలసీని సమీక్షించి ఉచితంగా సరఫరా చేస్తామని హామి ఇచ్చిన టి.డి.పి.కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికుల పనులు పూర్తిగా స్తంభించిపోయాయని .తాపీ కార్మికులతో పాటు భవన నిర్మాణ రంగంలో ఉండే 36రకాల పనులు చేసే కార్మికులు పనులపై ప్రభావం పడిందన్నారు. భవన నిర్మాణ పనులు లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెమో 1214ని రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యకలాపాలను పునరుద్ధరించాలన్నారు. గుర్తింపుకార్డులు, పెండింగ్ క్లెయిమ్స్,ఇతర పథకాలకు మళ్ళించిన బోర్డు నిధులను తిరిగి జమచేసి కార్మికులు సంక్షేమానికి ఉపయోగించాలన్నారు.






ఈ ధర్నా కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి సురేషు ఎం భాస్కర్ టి నారాయణ జి చెన్నకేశవ ఎస్ కే కాసిం ఎస్కే లతీఫ్ సిఐటియు నాయకులు బి నర్సింలు డి శ్రీనివాసులు భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## భవనరంగ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ పొదిలిలో సిఐటియు ధర్నా






**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

భవనరంగ కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నాడు పొదిలిలో ధర్నా జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఇసుకపాలసిని సమీక్షించి, అవసరమైన మేరకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించిందని రమేష్ విమర్శించారు అంతేగాక ఇసుక సరఫరాపై ఆంక్షలు విధించడం ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదన్నారు ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అలాగే ఇసుక లో నాణ్యత కూడా లోపించడంతో ఇంటి యజ మానులు నిర్మాణాలు నిలిపివేస్తున్నారన్నారు ఇందువల్ల నిర్మాణరంగం పై ఆధారపడిన భవన రంగ కార్మికుల కుటుంబాలు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రమేష్ చెప్పారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ కేంద్రాల్లో స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఇసుక సరఫరా పై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని రమేష్ డిమాండ్ చేశారు అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ మస్తాన్వలి, ఏ పాపారావు, ఎస్ వెంకట నరసయ్య, ఆర్ తిరుపతయ్య, బి సుబ్బయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో 318వ గాయత్రి హోమం

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

భాద్రపద పూర్ణిమ రోజున సర్వ శ్రేష్ఠమైన ఉమామహేశ్వర వ్రతం జరుపుకుంటా మనీ హోమ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ హేమ వితలేశ్వర స్వామి వారి దేవస్థానంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తి శ్రద్ధలతో గాయత్రి హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వం కైలాసంలో పరమేశ్వరుడు,పార్వతిదేవి మాటలాడుకొంటున్న సందర్భంలో జగత్తులోని సర్వం శక్తి మయమని,సృష్టి,స్థితి, లయలు తనచే జరుపబడుతున్నాయని జగదంబ పలికిందన్నారు.అపుడు శివుడు ఆగ్రహించి ఆమె నుండి తన అర్ధభాగాన్ని ఉపసంహరించు కున్నాడని పేర్కొన్నారు.ఆతరు వాత పార్వతి భయపడి గౌతమ మహర్షి చెప్పిన వ్రతం చేసి తిరిగి పరమేశ్వరుని కృపను, అర్ధ శరీరాన్ని పొందిందని పురాణ కథనమని వెంకటేశ్వరరావు తెలిపారు. శ్రీ హేమవితలేశ్వర స్వామి వారి దేవస్థానం లో భాద్రపద పౌర్ణిమ సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి వారి గణములకు హవిస్సులు ఇవ్వడం



జరిగింది.అల్లం వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కె.వి. రామారావు గారి సహకారంతో బాలాత్రిపుర సుందరీ మహిళా సమాజం వారు, గాయత్రీ పరివార్ వారు సంయుక్తంగా ప్రతినెలా పౌర్ణిమి సందర్భంగా గాయత్రీ హవనంఈ దేవాలయంలో నిర్వహిస్తున్నారు.318 వ హోమం రాచూరు వేంకటేశ్వర రావు- శివకుమారి దంపతులు హోమ పూజలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో కుసుమ కుమారి,బొమ్మిసెట్టి వాణి, పద్మజ,నాగలక్ష్మి కొత్త మాసు,అద్దేపల్లి నాగలక్ష్మి,నాగలక్ష్మి,బాలా,పద్మ, బాలాత్రిపురసుందరి తదితర మహిళలు పాల్గొన్నారు.

# వరద బాధితుల ఇక్కట్లను పట్టించుకోని మాజీ మంత్రి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 18:**

కృష్ణానది పరివాహక లంక గ్రామాలను వరద ముంచెత్తడంతో ఆ ప్రాంత ప్రజల గోడును పట్టించుకోకుండా మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున వ్యవహరించటం సరికాదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు.వేమూరు మండలం కుచ్చెర్లపాడు లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2009వ సంవత్సరం నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటున్న నాగార్జున పశ్చిమ డెల్టా వాసులకు అత్యంత సన్నిహితంగా ఉండేవారని, అటువంటి మాజీ మంత్రి నాగార్జున వేమూరు నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారని,మంత్రిగా చేసిన నాగార్జున వరదల సమయంలో ఒక్కరోజు వచ్చి,ఆ ప్రాంత ప్రజలకు కనిపించి వెళ్ళటం సమంజసమేనా అని ఆమె అన్నారు.వైసీపీ అధినేత దగ్గర నుండి మంత్రులు ఎమ్మెల్యేల వరకు నా ఎస్సీ,నా ఎస్టీ,నా బీసీ,నా మైనారిటీ అంటూ గత ఐదేళ్లు కాలం గడిపారని,అటువంటి ఎస్సీ -ఎస్టీలను వరదల సమయంలో గాలికి వదిలి వేయటం సమంజసమేనా అని ఆమె ప్రశ్నించారు.

### వరద బాధితుల సహాయార్థం

# లక్ష రూపాయల చెక్కు అందజేసిన రవిబాబు

**ఒంగోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ను కలసి లక్ష రూపాయల చెక్కును వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు దామాచర్ల జనార్ధన్ కు బుధవారం నాడు అందజేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్టం అప్పులుతో కూరకపోయిఉందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ అప్పులను తిరుస్తానే,అలానే రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరు అన్నం తినాలి అనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అతి తక్కువ ధరకే భోజనం అందించాలని అన్న క్యాంటీన్లు నిర్వర్తించడం రాష్ట్ర ప్రజలకు అలాగే మన అందరికి కూడా తెలిసిన విషయమే. ప్రభుత్వం అప్పులలో ఉన్న పరిస్థితులులోకూడా అన్న క్యాంటీనుల నిర్వహణకు, అమరావతి అభివృద్ధి కొరకు, వరదలు వలన నష్టపోయిన



ప్రజలను అదుకోవలనే ఉద్దేశ్యంతో నా వంతు సాయంగా ఒక లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని లక్ష రూపాయలు చెక్కును దామచర్ల జనార్దన్ కు అందజేశానని ఆయన తెలిపారు.

## అన్న క్యాంటీన్‌కు దాతల విరాళాలు

### ఎమ్మెల్యే ముత్తుములకు చెక్కులు అందచేసిన దాతలు




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గిద్దలూరు పట్టణంలో ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు.. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పలువురు దాతలు మర్యాద పూర్వకంగా కలిసి చెక్కులు అందచేశారు. కంభం పట్టణానికి చెందిన ఆరే బ్రహ్మయ్య రూ. 10,116-00 , బిజ్జాల కిషోర్ రూ. 10,116-00 , కొమరోలు మండలం, గొనెపల్లె గ్రామానికి చెందిన ఏలూరి రమణయ్య రూ. 10, 116-00 లు గిద్దలూరు ప్రభుత్వ వైదశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆదాం రూ. 15,000-00 లు మొత్తం రూ. 45348 -లు చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ కు విరాళాలు అందచేసిన దాతలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తపల్లె శ్రీనివాసులు, గోనా చెన్నకేశవులు, కటికల భాస్కర్, అంకయ్య గౌడ్, పాల్వాయి మురళీ, రాజు, శేఖర్, గోడి ఓబుల్ రెడ్డి, గంటా కృష్ణా రెడ్డి, బొమ్మరిల్లు శేఖర్, పిడతల శ్రీనివాసరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, వినోద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### కోతపల్లి గ్రామంలో రెండవ రోజు

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

### గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నడుస్తున్న పంచాయతీ కార్యదర్శి డి గీత



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 18**

కావలి మండల పరిధిలోని కోతపల్లి గ్రామంలో బుధవారం నాడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి డి గీత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు కొత్తపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం గ్రామాల్లోని ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సుభాషిని,డిజిటల్ అసిస్టెంట్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలపై అవగాహన సదస్సు

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 18**

కావలి పట్టణంలోని వెంగళరావు నగర లో ఉన్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో బుధవరం సబ్ పోస్ట్ మాస్టర్ ఆర్వి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో పోస్టల్ సేవాలపై ఆ ప్రాంతంలోని ప్రజాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంగళరావు నగర్ లో పోస్ట్ ఆఫీస్ నందు పోస్టల్ సేవలు రికరింగ్ డిపాజిట్, సేవింగ్ బ్యాక్, నెలవారీ ఆదాయం స్కీమ్, జాతీయసేవింగ్ సర్టిఫికేట్స్ లైఫ్, సుకన్య సమృధి యోజన పథ మెదలస సేవలు ఈ వెంగళ రావు నగర్ పోస్ట్ ఆఫీస్ నందు లభ్యమవుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వెంగళరావు నగర్, ఇందిర నగర్, తుఫాన నగర్, ఇందిరమ్మ కాలని, బాలకృష్ణ రెడ్డి నగర్, ప్రజలు మరియు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకావలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు మరయు వినియోగదారులు ప్రజాలు పాల్గొన్నారు.



# ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఏపీ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, భూమాత కి మేలి ముసుగు ఓజోన్ పొర - అప్కాస్ట్, విజయవాడ వారి ఆధ్వర్యం లో పోటీలు





**చీరాల, సెప్టెంబర్ 18,పెన్ పవర్**

ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఏపీ రాష్ట్ర శాస్త్ర సాంకేతికమండలి, బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, జాంధ్రపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పి.పూర్ణ చంద్ర రావు లు అన్నారు. ప్రపంచ ఓజోన్ దినో త్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఏపీకాస్ట్)ఆధ్వర్యంలో, జాంధ్ర పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, బుధవారం ప ర్యావరణంపై వ్యాసరచన,చిత్ర లేఖనం పోటీలను నిర్వహించా రు. ఈ సందర్భంగా జరిగిన కా ర్యక్రమంలో పలువురు మాట్లా డారు. ఆధునిక జీవనం పేరిట రిఫ్రిజి రేటర్లు, ఎయిర్ కండీషన ర్ల వాడకం పెరగడం కూడా, ఓజోన్ పొరపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. జీవా వరణానికి రక్షణ కవచంగా ఉండే ఓజోన్ పొర, మానవ స్వయం కృతాపరాధం వల్ల, నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. కాలుష్యం వల్ల ఓజోన్ పొర నెమ్మదిగా కరుగుతున్నట్టు, పర్యావరణ నిపు ణులు గుర్తించారని, న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన జేవీ నాగలక్ష్మి తెలిపారు. ఓజోన్ పొరపై వాహనాల నుంచి వెలువడే క్లోరోఫోరో కార్బన్ తీవ్ర ప్రభా వం చూపుతుందన్నారు. ఓ జోన్ పొర కాపాడుకోవడం మనందరి ఉమ్మడి బాధ్యత అన్నారు. సకల ప్రాణి కోటికి రక్షాకవచం 'ఓజోన్' అని, భూ గోళంపై గొడుగులా ఉంటూ, సమస్త జీవకోటికి రక్షణ కల్పి స్తున్న ఓజోన్ పొరకు, రంధ్రం పడితే ఏమవుతుందని, పర్యా వరణ ప్రేమికుల ఆందోళనలు గుర్తించాలని అన్నారు. ఓజోన్ పొర మానవాళికి చేసే మేలు గురించి అవగాహన ఉంటే, దానికి కీడు తలపెట్టే విధంగా మనం ఎవరమూ ప్రవర్తించమ న్నారు. మితిమీరిన వాయు కా లుష్యం వలన భూమిని సంర క్షించే సహజ గొడుగు లాంటి ఓజోన్ పొర దెబ్బతింటుంద న్నారు. అనేక ఆరోగ్య సమస్య లతో పాటు, ప్రకృతి వైపరీత్యా లు, పంటల్లో జన్యు మార్పులు సంభవించే అవకాశం ఉంద న్నారు. అనేక రకాలుగా మన ల్ని కాపాడుతున్న, ఓజోన్ పొర క్రమంగా క్షీణించిపోతుండటం ఆందోళన కలిగించే పరిణామ మని, దీనిని సంరక్షించేందుకు కృషి చేస్తున్న ఐక్య రాజ్య సమి తి సెప్టెంబరు 16ను ఓజోన్ ది నోత్సవంగా జరుపుతోందన్నా రు. సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల బారి న పడకుండా, భూమ్మీది సకల జీవరాశిని ఓజోన్ పొర సంరక్షి స్తుందని, ఇది భూతలం నుంచి దాదాపు 50 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉండే,స్ట్రాటో ఆవరణం లో క్రింది భాగంలో ఉంటుంద న్నారు.దీని మందం కేవలం 3 మిల్లీ మీటర్లు మాత్రమే, కానీ చేసే మేలు ఎంతోననిఅన్నారు.

మానవ చర్యల మూలంగా, ఓ జోన్ పొర ప్రభావితమవుతోం దన్న విషయంపై,1970ల నుం చి అధ్యయనాలు సాగుతున్నా యని, ఓజోన్ పొర సన్నగిల్లిన ట్లు(ఇదే 'రంధ్రం'గా వ్యాప్తిలోకి వచ్చింది) ఆ తరవాత కాలం లో కనుగొన్నారన్నారు. వృక్ష జీవజాతుల మనుగడకు, అత్యంత ముఖ్యమైన ఓజోన్ పొర దెబ్బతినడానికి, ప్రధాన కారణం క్లోరోఫ్లో రో కార్బన్లు (సీఎఫ్సీ), బ్రోమోఫ్లోరో కార్బ న్లు(బీఎఫ్సీ)కట్టడి చేయడానికి ప్రపంచ దేశాలు 1987 సెప్టెం బరు 15న మాంట్రియల్ ప్రొటో కాల్ నిఆమోదించాయన్నారు. సెప్టెంబరు 16ను అంతర్జాతీ య ఓజోన్ పొర పరిరక్షణ దినో త్సవంగా, ఐరాస సర్వ సభ్య సమావేశం 1994లో ప్రకటిం చిందన్నారు. జీవజాలంతో పా టు, మొక్కలకూ అతినీల లో హిత కిరణాలు తీవ్ర హాని కలి గిస్తాయని, అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న పర్యావరణ పరి రక్షణ సంస్థ (ఈపీఏ) సంస్థ, మూడున్నర దశాబ్దాల క్రితమే దీనిపై ఓ నివేదిక ప్రచురించిం దన్నారు. ఓజోన్ పొర బాగా దెబ్బతింటే, రాబోయే 88 సంవ త్సరాల్లో, ఒక్క అమెరికాలోనే నాలుగు కోట్ల క్యాన్సర్ కేసులు అధికంగా నమోదై, ఎనిమిది లక్షల మరణాలు సంభవిస్తా యని హెచ్చరించిందన్నారు. అతినీలలోహిత కిరణాలు నే రుగా భూమి మీదకు ప్రసరిస్తే, మనుషులు పలు రకాల క్యా న్సర్ల బారిన పడతారన్నారు. వృద్ధాప్యం, కంటి సమస్యలు పెరుగుతాయని అన్నారు. రోగనిరోధకశక్తి తగ్గిపోతుందని, మొక్కల్లో కిరణజన్య సంయోగ క్రియ దెబ్బతింటుందన్నారు. ప లు పంటలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధృవప్రాంతాల్లో ఓజోన్ పొర పలుచబడినట్లు, వివిధ నివేదికలు వెల్లడించా యని, దీని వల్ల మంచు కరిగి సముద్రాల్లో నీటి మట్టం పెరు గుతుందన్నారు.ఫలితంగా తీర ప్రాంతాలకు కోలుకోలేని నష్టం వాటిల్లుతుందన్నారు. విపరీత మైన ఇంధన వినియోగం, ఏసీ లు, ఫ్రిజ్ ల లో వాడే ప్రమాద కర రసాయనాలు, ఓజోన్ పొర కు నష్టంచేస్తాయని, సీఎఫ్సీ ల కు ప్రత్యామ్నాయంగా, విని యోగిస్తున్న హైడ్రోఫ్లోరో కార్బ న్ల(హెచ్ఎఫ్)తోనూ, ఆ పొరకు ప్రమాదమేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. వీటన్నిం టికీ తోడు కార్చిచ్చులు సైతం, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నా యని తెలిపారు. అమెజాన్ అడవుల కార్చిచ్చు ఈ మేరకు, ఆ పొరపై ప్రభావం చూపినట్లు, పుడమి చుట్టూ ఆవరించి ఉ న్న, సహజ రక్షాకవచాన్ని సం రక్షించుకోవడానికి, ప్రపంచ దేశాల సమష్టి కృషి కొనసాగా లని భాను చంద్ర పేర్కొన్నారు. ఓజోన్ పొరపై దుష్ప్రభావం చూపే రసాయన సమ్మేళనాల న్నింటినీ, ఖచ్చితంగా నియం త్రించాలనీ అన్నారు. అనంత రం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రా రెడ్డి, విశ్రాంత వ్యవసా య శాస్త్ర వేత్త చెంగలరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 23వ తేదీకి నాటికి పంట నమోదు చేసుకోవాలి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండలం లోని రైతులకు తెలియజేయునది ఏమనగా ఖరీఫ్ 2024 కాలంలో ఇప్పటి వరకు సాగు చేసిన వివిధ పంటలైన ప్రత్తి, మిరప, కంది, పొగాకు, ఆముదం, కూరగాయలు మొదలగు పంటలను ఈ పంట నమోదు ఈ నెల 23 తేదీ నాటికి మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రం లలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట లను అప్ నందు నమోదు చేసుకోవాలని అలాగే రైతులు ఈ కేవైసీ చేపించు కున్న వారికే వ్యవసాయ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం సీజ్



**పలమనేరు, పెన్ పవర్ సెప్టెంబరు 18**

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సీజ్ చేసినట్లు పెద్దపంజాణి ఎస్సై సహదేవి తెలిపారు. మండలంలోని రాజుపల్లి చెక్పోస్ట్ వద్ద బుధవారం వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా గల్లావారిపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు ద్విచక్రవాహనంపై మద్యం తరలిస్తుండగా నిందితున్ని అదుపులోకి తీసుకొని, 90మిల్లీలు గల 1008 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసి నిందితున్ని రిమాండుకు తరలించినట్లు ఆమె తెలిపారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మకు ఆత్మ శాంతి చేకూరాలని దైవజనుల ప్రార్థనలు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 18**

మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఆత్మ శాంతి చేకూరాలని దైవ జనులు ప్రత్తిపాటి నివాసం వద్ద బుధవారం సాయంత్రం ఆరాధన కుడికలకు ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ నందమూరి కృష్టాఫర్ మరియు నియోజకవర్గంలోని పలు చర్చిలకు చెందిన దైవజనులు ఈ శాంతి ప్రార్థనలలో పాల్గొనడం జరిగింది.

## ప్రత్తిపాటి నారాయణమ్మకు నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 18**



మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు స్థానిక పండరి పురంలోని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి విచ్చేసిన మాజీ మంత్రులు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ.ఉదయగిరి మాజి శాసనసభ్యులు బోలినేని వెంకట రామారావు , రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి.మాజి శాసనమండలి సభ్యులు రామకృష్ణ , మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు. కాటన్ అసోషియన్ యూనియన్ సభ్యులు. ప్రత్తిపాటి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా నాయకులు పత్తిపాటి నారాయణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడ్ని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా. మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.టీడీపి నాయకులు .మద్దు మాల రవి. మురకొండా మల్లి బాబు. షేక్ అజారుద్దీన్.జవ్వాజి బుచ్చిబాబు. లేనిన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబరు 18**

మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని కళామందిర్ సెంటర్, మార్కెట్ సెంటర్, గంటలమ్మ చెట్టు, మరియు పట్టణంలోని పలుచోట్ల పారిశుధ్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని,పరిశీలించారు.అదేవిధంగా పట్టణంలోని ప్రజలకు ఎటువంటి పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాల్సినదిగా మున్సిపల్ సిబ్బందిని ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ ఈ కార్యక్రమం నందు సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు.మెస్త్రులు బైర సతీష్. రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయి

### తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 18**

క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయని చిలకలూరిపేట తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఏ ఎం జి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెలక్షన్స్ కోసం అండర్ 17, 14 విభాగాల్లో బాలబాలికలకు జూడో పోటీలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై చిన్ననాటి నుండే దృష్టి పెట్టాలన్నారు. క్రీడలు శరీర ధారుధ్యాన్ని , మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని వివరించారు. ఏ ఎం జి డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వాన్ని, నైపుణ్యతని పెంపొందించుకోవాలన్నారు . జూడో, మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం రిజర్వేషన్ గా ఇచ్చేందుకు ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో గుంటూరు, పల్నాడు , బాపట్ల జిల్లాలో చెందిన 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నూతక్కి రవి, షేకు ఖాసిం బుడే, శివరామకృష్ణ, దుర్గ, పిడి ఇమాన్యుల్ రాజ్, శ్రీనివాసరావు , సాయిరాం, సతీష్, ఎం వి సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువుంచిన టపాసుల స్వాధీనం, కేసు నమోదు

### అర్బన్ సీఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గిద్దలూరు మండలం కృష్టంసెట్టి పల్లె ఒక ఇంట్లో అక్రమంగా నిలువుంచిన టపాసులు విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ కె సురేష్ బుధవారం దాడి చేసి టపాసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామం లో నిరంజన్ అనే వ్యక్తి ఇంట్లో లైసెన్సు లేకుండా షుమారు రు 10000 ల ఫైర్ టపాసులు ఉన్నందున వాటిని స్వాడినపరుసుకొని అతని పై కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ తెలిపారు.

# 112 బస్తాలతో దొరికిన

# ట్రాక్టర్ ఎక్కడ సారూ...?

పేదల కడుపు కొడుతున్నారు
రేషన్ బియ్యం అమ్ముకో... సొమ్ము చేసుకో
పేదోడి బియ్యానికి పాలిష్
పాలిష్ తో మోసపోతున వినియోగదారులు
రేషన్ దందాపై తూతూమంత్రంగా దాడులు
కలెక్టర్ గారు మీరైనా స్పందించండి సారూ..









ఎపిసోడ్ 3

**పీసీ పల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18**

ఉన్నోడిని కొట్టైనా పేదోడికి పెట్టు అన్నది మన టాలీవుడ్ లో ఓ సూపర్ హిట్ సినిమాలోని ఫార్ములా కానీ ప్రస్తుతం కొంతమంది పీసీ పల్లి మండలం చెందిన రేషన్ బియ్యం అక్రమార్కులు దీన్ని అర్థాన్ని మార్చేసి పేదవాడి కడుపు కొట్టి ఉన్నోడికి అమ్ముకో సొమ్ము చేసుకో అనే విధంగా మార్చేశారు. ఇందుకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పూర్తి సహకారం కూడానూ.. వివరాల్లోకి వెళితే... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ బియ్యంపీసీ పల్లి మండలానికి చెందిన అక్రమార్కులు కార్డుదారుల వద్దనే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఓ చోట నిల్వ ఉంచి రాత్రి వేళల్లో లారీల సహాయంతో జిల్లాలు రాష్ట్రాలు దాటిస్తున్నారు. అక్కడ కొందరు అక్రమార్కులు అక్రమంగా పాలిష్ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారనీ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ రేషన్ బియ్యం దందాను నియంత్రించడంలో ఎన్ఫోర్స్ మెంట్, రెవిన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని చెప్పాలి... కొందరు డీలర్లు పెద్ద అలవలపాడు కొత్తూరు గ్రామంలో మాదవరపు నరసింహారావు రేషన్ మాఫియా డాన్ తో చేతులు కలిపి గత కొంతకాలంగా పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టణాలు, పల్లెటూర్లలోని కొన్ని రైస్ మిల్లులకు, అదేవిధంగా గ్రామాల్లో స్టాక్ పాయింట్లకు, తరలించి రేషన్ బియ్యాన్ని జిల్లాలో రాష్ట్రాలు దాటిస్తున్నారు. ఏ విధంగా జిల్లాలు రాష్ట్రాలు దాటించిన రేషన్ బియ్యాన్ని అక్కడ కొందరు అక్రమార్కులు పాలిష్ పట్టించి ఆకర్షణీయమైన బస్తాలలో వివిధ రకాల బ్రాండ్లతో మార్కెట్లోకి విడుదల చేసి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకునే అక్రమ వ్యాపారులు అధికంగా ఉన్నారు. కాకా ఇది ఏమీ తెలియదని వినియోగదారులు వివిధ రకాల బ్రాండ్ కలిగిన బియ్యాన్ని కొనుగోలు చేసి మోసపోతున్నారు. రేషన్ షాపులలో బియ్యంలో దాదాపు సగభాగం ఇలాగే సైక్లింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదంతా ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ కి తెలిసినా, అక్రమ వ్యాపారులు, మిల్లర్లు ఇచ్చే మామూళ్ళకు కక్కుర్తిపడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి? ఈపాస్ మిషన్లు వచ్చిన తర్వాత కొంతమేర బియ్యం అక్రమ రవాణా తగ్గినా, ఈ మధ్యకాలంలో కొత్త మార్గాల ద్వారా , రేషన్ మాఫియా డాన్ పీసీపల్లి మండలానికి చెందిన అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని డీలర్ల వద్ద సేకరించి, రైస్ మిల్ కు తరలించడం పెద్ద ఎత్తున మొదలుపెట్టారు. ఇటీవల ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ చేసిన దాడులల్లో పట్టుబడిన రేషన్ మాఫియా డాన్ నరసింహారావు పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ. అధికారులు ఎవరు కూడా అటువైపు రాకుండా నెల మామూళ్ళు ఇచ్చి ఈ తతంగమంతా నడిపేవారని బహిరంగంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇదంతా చూస్తుంటే కొంతమంది డీలర్లు రెండు లేదా మూడు రోజుల వరకే బియ్యాన్ని ప్రజలకు అందజేసి తర్వాత అయిపో యాయి అంటూ, లేదా వచ్చే నెలలో ఇస్తామంటూ షాపులు మూసి వేసి మిగిలిన రేషన్ బియ్యాన్ని అమ్ముకొని జేబులు నింపుకోవడం వరంగా మారింది. గతంలో మండలంలో ఎన్ ఫోర్స్ మెంట్, విజిలెన్స్ అధికా రులు రేషన్ షాపుల పై దాడులు నిర్వహించి ఉండాల్సిన నిల్వల కన్నా అధిక సంఖ్యలో రేషన్ బియ్యం ఉండటం గమనించి అధికారులు కేసులు రాసిన సంఘటన ఇందుకు నిదర్శనం. అయితే ఇప్పుడు ఆ దాడులు ఏమైనట్టు.... కేసులు ఏమైనట్టు సారూ... పలువురు ప్రశ్నించుకుం టున్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని డీలర్లు, రేషన్ దొంగలు, అక్రమార్కులు పందికొక్కుల్లా తింటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**తూతూమంత్రంగా మారినా అధికారుల చర్యలు...:** గత 6 రోజుల క్రితం 112 బస్తాల రేషన్ బియ్యంతో పట్టుబడిన ట్రాక్టర్ ఎక్కడా అని పత్రికలో కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా అనిపించకపోవడం విడ్డూరం. ఈ తతంగం మొత్తం సంబంధిత అధికారులకు తెలిసి జరుగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులకు నెలనెలా అక్రమార్కులు మామూళ్లు ముట్ట చెబుతుండడంతో, అక్రమార్కులపై, రేషన్ డీలర్ల పై చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు తగు చర్యలు తీసుకొని పేదవాడికి అందాల్సిన బియ్యాన్ని దోచుకుంటున్న అక్రమార్కులను, రేషన్ డీలర్లు పై తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటారో... లేదో... వేచి చూడాల్సిందే.. అంతే కాకుండా ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ సారూ... 112 బస్తాల అక్రమ రేషన్ బియ్యంతో పట్టుబడిన ట్రాక్టర్ ఎక్కడ ఉందో ప్రజలకు చెప్పాలని పలువురు కోరుతున్నారు..

**కలెక్టర్ గారు మీరైనా స్పందించండి**

మండలం నుండి స్వీకరించిన రేషన్ బియ్యాన్ని పీసీపల్లి మండలంలో పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తూ పట్టు బడిన ట్రాక్టర్ జాడ ఎక్కడ ఉందో గుర్తించాలని, రాత్రి వేళల్లో లారీలకు ఎత్తి జిల్లాలు, రాష్ట్రాలు దాటిస్తున్నా.. సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు...? పేదోడి బియ్యం అక్రమ దందా పై జిల్లా కలెక్టర్ గారైన స్పందించి అక్రమార్కులపై, అక్రమార్కులకు బియ్యాన్ని అందించే రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పారిశుధ్య పనులు వేగవంతంగా చేపడుతున్నారు. వీధులను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపడుతున్నారు. నిల్వజేరిన వ్యర్థాలను తొలగించే పనికి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు పట్టణంలో జరుగుతున్న పరిశుద్ధ పనులను పర్యవేక్షిస్తున్నారు.

## కొండారెడ్డి మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే మానుగుంట



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 18**

వరికూటి కొండారెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు . బుధవారం అమ్మపాలెం గ్రామంలో వరికూటి కొండారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొండారెడ్డి చనిపోవడానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వైకాపా నాయకులు పరిటాల వీరాస్వామి, కట్టా హనుమంతరావు, చెన్నిబోయిన శ్రీను, కుంబాల క్రాంతి కుమార్, బాపతు మాలకొండా రెడ్డి తదితరులు ఉన్నారు.


## కాలి పడి ఉన్న మానవ శరీరం



**దొనకొండ సెప్టెంబర్ 18 పెన్ పవర్**

గంగదేవిపల్లి తుమ్మెదలపాడు మధ్యలో మల్లెల వాగు వద్ద పూర్తిగా కాలిపోయి పడి ఉన్న మానవ శరీరం. పొలం పనులకు వెళ్లే వారు చూసి గ్రామస్థులకు తెలియజేసినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కందికట్టు కోటేశ్వరరావు 15వ వర్ధంతి సందర్భంగా భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 18**

కావలి పట్టణ నివాసులు ప్రజాశక్తి విలేకర్ కందికట్టు నారాయణ తండ్రి కీర్తిశేషులు కందికట్టు కోటేశ్వరరావు 15వ వర్ధంతి సందర్భంగా కందికట్టు నారాయణ - శ్యామల దంపతులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర ద్వారా పట్టణంలోని యాచకులకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కందికట్టు.నారాయణ - శ్యామల గత కొన్ని సంవత్సరాలుగా వారి ఇంట్లోని పెద్దల పేరుతో పేదలకు సేవలందిస్తూ ఉన్నారని తెలిపారు. దానిలో భాగంగానే నేడు కీ శే కందికట్టు కోటేశ్వరరావు 15 వ వర్ధంతి సందర్భంగా తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. కీ శే కె.కోటేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## వరద బాధితుల మోటార్ బైక్ రిపేర్ చేసిన కొమరోలు మెకానికులు

**వరద బాధితుల సహాయార్థం బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడకు తరలి వెళ్లిన కొమరోలు బైక్ మెకానికులు.**
**కొమరోలు నుంచి మెకానికులు రావడంతో హర్షం వ్యక్తం చేసిన విజయవాడ వరద బాధితులు.**
**విజయవాడకు తరలి వెళ్లిన మెకానిక్లను అభినందిస్తున్న కొమరోలు వాసులు.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

విజయవాడ వరద బాధితుల సహాయం లో మేము సైతం అంటూ కొమరోలు లోని బైక్ మెకానికులు విజయవాడకు వెళ్లి వరద బాధితుల బైక్లను రిపేరు చేసి, మానవత్వాన్ని చాటుకుని శభాష్ అనిపించుకున్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడలోని పలు కాలనీలు, వీధులు వర్షపు నీటికి ముంపుకు గురయ్యాయి. వర్షపు నీరు వరదగా మారి ఇళ్లలోనికి రావడంతో చాలామంది తీవ్ర కష్టనష్టాలకు గురయ్యారు. అనేకమంది వాహనాలు వరద నీటిలో చిక్కుకొని పాడైపోయాయి. వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు మరమ్మతుల గురి అయ్యాయి. ఆ సమాచారం తెలుసుకున్న బైక్ మెకానిక్ల సంఘం ఆధ్వర్యంలో కొమరోలు లోని వివిధ బైక్ షాపుల మెకానికులు 11 మంది గత వారంలో విజయవాడకు వెళ్లి పాడైపోయిన వరద బాధితులకు చెందిన దాదాపు 300 మోటార్ బైక్ లకు ఉచితంగా రిపేర్లు చేసి వాటిని మళ్ళీ రోడ్డెక్కించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీనితో ప్రకాశం జిల్లాకు మారుమూల లో ఉన్న కొమరోలు నుంచి విజయవాడకు వచ్చి మోటార్ బైక్లను ఉచితంగా రిపేర్ చేసిన కొమరోలు మెకానిక్లను విజయవాడలోని అధికారులు, వరద బాధితులు పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. కాగా విజయవాడకు వెళ్లి ఉచితంగా వరద బాధితుల మోటార్ బైక్లను రిపేరు చేసి సహాయం చేసిన కొమరోలు బైక్ మెకానిక్లను కొమరోలు వాసులు అభినందిస్తున్నారు.



## నేడే అన్న క్యాంటీన్ ప్రారంభం




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అన్న క్యాంటిన్ ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి గురువారం ప్రారంభించనున్నారు గిద్దలూరు పట్టణము నందు పేదలందరికి కేవలము 5/-రూపాయలతో ఉదయము టిఫను, మధ్యాహ్నామ, రాత్రి కి భోజనము ఏర్పాటు చేయుటకు పట్టణము లోని రైల్వే స్టేషన్ సమీపంలో తహసీల్దార్ వారి కార్యాలయ ఆవరణలో గురు వారము సాయంత్రము 7:00గంటలకు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్న క్యాంటీన్ ను ప్రారంభింస్తారని నగరపంచాయతీ కమీషనర్ వెంకట దాస్ తెలిపారు.

## భారీ వర్షాలు, వరద విపత్తుతో నష్టపోయిన కుటుంబాలకు ఈనెల 20వ తేదీన నష్టపరిహారం పంపిణీ






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 18**

సిద్ధంగాఉండాలని ఏపీ విపత్తు నిర్వహణ, రెవిన్యూశాఖ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్. పి.సిసోడియా ఆదేశించారు. విపత్తు నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర రాజధాని నుంచి బుధవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టంపై ఏపీ విపత్తు నిర్వహణ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సిసోడియా జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్టం అంచనాలపై నివేదిక పంపాలని ఆదేశించారు. మత్స్యకారులు, చేనేతలు, వ్యవసాయ, ఉద్యానవన పంటలు తదితర అంశాలపై తదుపరి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. తీర ప్రాంతమైన బాపట్ల జిల్లాలో 7,970 గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకుని దెబ్బతిన్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. విపత్తుతో 3 మండలాల్లోని 24 గ్రామాలు నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. 30 వేల మంది బాధితులయ్యారని కలెక్టర్ తెలిపారు. 194 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, 214 కచ్చా గృహాలు, 245 పూరీలు దెబ్బతిన్నట్లు వివరించారు. 438 గేదెల షెడ్లు దెబ్బ తిన్నాయని చెప్పారు. 24 గేదెలు, ఒక దున్నపోతు, 34 గొర్రెలు, మేకలు, 351 కోళ్లు మృతి చెందాయన్నారు. నష్టపోయిన కుటుంబాలలో నాలుగు యానాది కుటుంబాలకు ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేవని ఆయనకు వివరించారు. సదరు కుటుంబాలకు పరిహారం నేరుగా అందించడానికి అనుమతి ఇవ్వాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించిన మేరకు అత్యవసరంగా జిల్లాకు రూ.7.09 కోట్లు నిధులు కావాలని విన్నవించారు. పంట నష్టం వివరాలను లిఖితపూర్వకంగా నివేదిక పంపుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబోరింగ్ పంపు ఏర్పాటు

**చీరాల, సెప్టెంబర్ 18, పెన్ పవర్**

ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ చీరాల వాకర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో, నిరం తరం నిర్వహిస్తున్న కార్యక్రమా లలో భాగంగా, ప్రపంచ నీటి పరిరక్షణ దినోత్సవం సందర్భం గా, వాకింగ్ ప్రజలఅవసరార్థం, హైస్కూల్ గ్రౌండ్స్ నందు, వా కింగ్ అసోసియేషన్ సభ్యులు మాదల చిన సుబ్బారావు ఆర్థిక సహకారంతో రూ.11వే ల విలువగల, బోరింగ్ పంపు ను ఏర్పాటు చేసి, 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ చే కొబ్బరికాయ కొట్టించి, బో రింగ్ పంపు ను ప్రారంభించా రు.మాదల చిన సుబ్బారావు శ్రీకృష్ణ గోశాలకు, గోవులకు ఆహారం నిమిత్తం,రూ.1,500/- లు విరాళం అందజేశారు. కా ర్యక్రమంలో ప్రెసిడెంట్ పోలు దాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, వలివేటి మురళీ కృష్ణ, నారాయణమూర్తి, మ ధు సూదనరావు, పూర్ణచంద్ర రావు, చింతా రమేష్, వీరాంజ నేయులు, తిరుపతిరావు, గు ద్దంటి రమేష్, నాగేశ్వరరావు, రవి, భాస్కర్, మద్దు జయప్ర సాద్, శ్రీను, వాకింగ్ అసోసియే షన్ సభ్యులు పాల్గొన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# నేటి నుంచి 11 రోజుల పాటు విశాఖ వేదికగా జాతీయ స్థాయి దివ్య కళా మేళా

### ప్రారంభించనున్న కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

### ఎన్.డి.ఎఫ్.డి.సి. జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్





**విశాఖ సిటి,పెన్ పవర్, సెప్టెంబర్ 18**

దివ్యాంగులు, దివ్యాంగ కళాకారులు రూపొం దించిన, తయా రు చేసిన వివిధ రకాల ఉత్ప త్తుల ప్రదర్శన నిమిత్తం ఏర్పాటు చేస్తున్న జాతీ య స్థాయి దివ్య కళా మేళా విశాఖ వేదికగా 11 రోజుల పాటు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.ఏయూ హైస్కూ ల్ సమీపంలోని మెరైన్ గ్రౌండ్లో దేశ వ్యా ప్తంగా వచ్చే కళాకారులు తయారు చేసిన ఉత్ప త్తుల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఈ క్రమం లో 100 స్టాళ్లు ఏర్పాటు చేశామని, రాష్ట్రం నుం చి 10 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 19 నుంచి 29 వ తేదీ వరకు కేంద్ర సామాజిక న్యాయం %ఇ% సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని దివ్యాంగజన్ సాధికారత విభాగం, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే దివ్య కళా మేళా కార్యక్రమ వివరాలను కేంద్ర దివ్యాంగ సాధికా రత విభాగం జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడించారు.దివ్యాంగులను, దివ్యాంగ కళాకారులను ప్రోత్సహించే క్రమంలో ఈ జాతీయ స్థాయి మేళాను నిర్వహిస్తున్నామ ని, విశాఖ ప్రజలందరూ ఆదరించి, దివ్యాంగుల కు మద్దతుగా నిలవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు దేశంలో 18 రాష్ట్రాల్లో ఇలాంటి మేళాలు నిర్వహించారని, తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్నా రని తెలిపారు. విశాఖపట్టణంలోని ఏయూ మెరైన్ మైదానంలో గురువారం నుంచి ప్రారంభమయ్యే మేళాలో సుమారు 100 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, 20 రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచుతారని వివరించారు. ప్రతి రోజూ ఉదయం 9.00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని స్పష్టం చేశారు. సాయంత్రం ముగింపు సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మేళాలో భాగంగా ఈ నెల 26వ తేదీన జాబ్ మేళా కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగు లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జాతీయ స్థాయి విద్య కళా మేళా గురువారం సాయంత్రం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రారంభకానుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువత, మహిళలు, ఇతర పౌరులు మేళాలో పాల్గొని విజయవంతం చేయాలని, దివ్యాంగులకు మద్దతుగా నిలవా లని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పర్యాటక అవార్డులకు

# దరఖాస్తుల స్వీకరణ

### సెప్టెంబర్ 22 లోగా అందజేయాలన్న కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరిం . చుకొని సెప్టెంబర్ 27 న అవార్డులు అందజేసేం దుకు వీలుగా 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ .ఏపీ టూరిజం.కం నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాల న్నారు. ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్టత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహిం చే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయె న్సర్ విభాగాలకు అవార్డులు అందజేయను న్నట్టు వివరించారు.

## మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణకు ఘన సన్మానం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, చింతపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మన్యం గాయకుడిగా తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న గాయకుడు దుడ్డు సత్యనారాయణ సేవలను గుర్తించి చింతపల్లి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం విజయభారతి , జన జాగృతి అధ్యక్షులు ఉపాధ్యాయుడు ముర్ల వెంకటరమణ తదితరులు చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఆహ్వానం మేరకు కళాశాలకు వచ్చిన దుడ్డు సత్యనారాయణ విద్యార్థులకు ఉపన్యాసిస్తూ తన అనుభవాలు మరియు పాటల ప్రస్థానం వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తమ కాలేజీకి ఒక పాట రాసి ఇవ్వమని అడగగా త్వరలోనే మంచి పాటను రాసి ఇస్తామని ఆయన తెలిపారు. కళాశాల విద్యార్థులకు ఆటల్లో నైపుణ్యం పొందిన వారికి మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ పాత్రుడు, ముర్ల వెంకటరమణ, సత్యారావు, వి రమణ, కెజియ, పావని రవీంద్రా నాయక్, జగత్ రాయి, శివకుమార్ జగదీష్ బాబు. సతీష్ ఈశ్వరరావు రవి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ దీపిక ఐపీఎస్ ఆదేశాలతో..

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు





**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**



జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. చీడికాడ మండలం, అప్పలరాజు పురం గ్రామ సమీపంలో పోలీసులకు రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద కారును తనిఖీ చేయగా 50 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ, కర్ణాటక రాష్ట్రం చెందిన ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. నిందితులు పెదబయలు మండలం, గోమంగి గ్రామం నుండి గంజాయిని కొనుగోలు చేసి అప్పలరాజు పురం మీదుగా అనకాపల్లి వెళుతుండగా పట్టుబడ్డారు. గంజాయి, హోండా సిటీ కారు మరియు 3 మొబైల్ ఫోన్ లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్ కు పోలీసులు తరలించారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 37 కేసులు నమోదు చేశారు. హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 295 కేసులు నమోదు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందిపై కేసులు, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 418 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,07,285/- లు విధించారు. జిల్లా పోలీసులు రైడ్ చేసి, 2 కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, ఒక లీటర్ మద్యం, 1 లీటర్ నాటు సారా ను స్వాధీనం చేసుకోగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, యువత అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకుండా మరియు సైబర్ క్రైమ్స్ గూర్చి పోలీసు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్.పి.ఎస్ వాత్సల్య

### ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్

**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :**




పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్.పి.ఎస్ వాత్సల్య యోజన పథకం ఎంతగానో దోహద పడుతుందని ఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజ ర్ పంకజ్ కుమార్ పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఎన్.పి.ఎస్ వాత్సల్య యోజన పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ నుంచి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా బుధవారం సాయంత్రం ప్రారంభిం చారు. సిరిపురం వద్ద నున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిపాలన విభాగంలో ఎస్బిఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్, నాబార్డ్ డిడిఎం సామంత్ కుమార్, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, విద్యార్థులు జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్ర మంలో భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమం అనంతరం డీజిఎం మాట్లాడుతూ ఎన్పిఎస్ వాత్సల్య యోజన కింద తల్లిదండ్రులు పింఛను ఖాతాలో పెట్టుబడి పెట్టడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చని అన్నా . రు. ఈ పథకం దీర్ఘకాలంలో సంపదను సృష్టించ డానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది చాలా పెట్టుబడి ఎంపికలను కలిగి ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లల పేరుతో ఏడాదికి కనీసం రూ. 1,000తో పెట్టుబడితో ప్రారంభిం చవచ్చని పేర్కొన్నారు. పిల్లలకు 18 ఏళ్లు నిండి న తర్వాత ఖాతా నుండి నిధులను ఉపసంహ రించుకోవచ్చని ఆయన తెలిపారు. దీంతో సమాజంలోని అన్ని వర్గాలకు ఈ పథకం అందుబాటులోకి వస్తుందని, ఈ పథకం సమగ్ర తను,ఆర్థిక భద్రతను ప్రోత్సహిస్తుందని వివరిం చారు. ఈ పథకం చిన్న మొత్తాల పథకమైన ప్పటికీ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, ఫలితాలు అమోఘమని స్పష్టం చేశారు. ఈ పథకంతో పిల్లల్లో పొదుపు అలవాటు కావడమే కాకుండా, వికసిత్ భారత్ ట 2047 నాటికి భారతదేశం ఆర్థికంగా ఎదగాలనే ప్రధానమంత్రి లక్ష్యానికి ఇది ఎంతగానో దోహదమవుతుందని ఆకాంక్షించారు. అన్ని జాతీయ బ్యాంకుల్లో దీన్ని ప్రారంభించుకోవచ్చని, దేశవ్యాప్తంగా అత్యధిక బ్రాంచులు కలిగిన ఎస్బిఐలో అత్యధికంగా ఖాతాలు తెరవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత మంచి పథకాన్ని మీకోసం కాకుండా మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఆలోచన చేసి ఖాతాలు ప్రారంభించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం సామంత్ కుమార్, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్,బ్యాంకు అధికారులు, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసికి ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ పరామర్శ

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ప్రస్తుతం విశాఖలోని ఆయుష్మాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్పీటిసి వారా నూకరాజును ఆంధ్ర మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. పసుపులేటి లక్ష్మణరావు బుధవారం నేరుగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నూకరాజు ఆరోగ్య పరిస్థితి, అతనికి అందుతున్న వైద్య చికిత్స తదితర వివరాలను ఆరా తీశారు. వ్యాధి నయమై త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆప్కో ఉద్యోగి గసాడి బాబురావు పాల్గొని జడ్పీటిసి నూకరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.



## ఆరిలోవ అన్న క్యాంటీన్‌కు అడ్డంకిగా "అమూల్ మిల్క్ పార్లర్"

### ట్రాఫిక్ కి అడ్డంకిగా ఉన్న "అమూల్ పార్లర్"ను వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతున్న ప్రజలు





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డు అన్న క్యాంటీన్ లో అమూల్ పార్లర్ ట్రాఫిక్ కష్టాలను తెచ్చిపెట్టింది. అమలు పార్లర్కు అనుమతులు ఉన్న ఆ ప్రాంతంలో అనుమతులు లేవని ఆరిలోవ అంటేనే ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో అన్న క్యాంటీన్ రానుక్కుని అమలు పార్లర్ కు అనుమతులు ఇవ్వడంపై స్థానికులు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. మరి ముఖ్యంగా స్కూల్ కాలేజీలకు కి వెళ్లి వచ్చే సమయాలలో ఈ ప్రాంతం మరి ముఖ్యంగా అత్యంత రద్దీగా ఉంటుంది దానికి తోడు అన్న క్యాంటీన్ తొ ఆ ప్రాంతం మరింత రద్దీ ఏర్పడే అవకాశం ఉంది అధికారులు ఇప్పటికైనా స్పందించి. అన్న క్యాంటీన్ సమీపంలో ఉన్న రోడ్లకు ఇరువైపులా ఉన్న వడ్డీలను తొలగించాలని ట్రాఫిక్ కష్టాల నుంచి కాపాడారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అన్న సంతర్పణలో పాల్గొన్న పచ్చిమ ఎమ్మెల్యే తనయుడు మౌర్యసింహ






**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం పరిధిలో ఏర్పాటుచేసిన పలు వినాయకచవితి మహోత్సవ కార్యక్రమాలలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు తనయుడు మౌర్యసింహ పాల్గొన్నారు. ముందుగా వినాయకుడుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని, ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి మహోత్సవాల కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## జిల్లాలోని లేఅవుట్లను పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎం.డీ రాజాబాబు





**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు జిల్లాలోని ఇళ్ల స్థలాల లేఅవుట్లను పరిశీలించా రు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో చేప డుతున్న ఇళ్ల నిర్మాణాల లేఅవుట్లను సందర్శిం చారు. అక్కడ పరిస్థితులను గమనించారు. జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా తంగుడుబిల్లి, గిడిజాల, జగన్నాథపురం, ముదపాక, గొల్లలపా లెం పరిధిలోని లేఅవుట్లను తనిఖీ చేసి అక్కడ నిర్మాణ పరిస్థితులను గమనించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ డి. అఖిల దగ్గరుండి అన్ని లేఅవుట్లను చూపించారు. వాటి స్థితిగ తులను ఎండీకి వివరించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలు, జియో ట్యాగింగ్, లబ్ధిదారుల వివరాలను తెలిపారు.ఇటీవల జిల్లాలో జరిగిన సమావేశాలు,తీసుకున్న నిర్ణయాల గురించి వెల్లడించారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ ఈ.ఈ సత్యనారాయణ, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీకాకుళం డిఎస్పీ సిహెచ్ వివేకానంద పుట్టినరోజు వేడుకలు



**మధురవాడ, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

డిఎస్పీ సి.హెచ్.వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పోతిన నానాజీ, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో విశాఖపట్నం దిశా ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రస్తుతం శ్రీకాకుళం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నటువంటి డి.ఎస్పీ సిహెచ్ వివేకానంద జన్మదిన వేడుకల్లో భాగంగా "అమ్మఒడి" ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఉన్నటువంటి అనాధ పిల్లలతో కలిసి మొదట పోతిన నానాజీ, అనురాధ దంపతులు కేక్ కటింగ్ చేసి, డీఎస్పీ సిహెచ్ వివేకానందకు అభినందనలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోతిన అనురాధ మాట్లాడుతూ విశాఖపట్నం దిశ అసిస్టెంట్ కమిషనర్ గా ఎంతో చక్కగా తనదైన రీతిలో విధులు నిర్వర్తించారన్నారు. అలాగే డిఎస్పి వివేకానంద ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినటువంటి వ్యక్తిగా ఆయన బాటలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో పోతిన వెంకీ, నాగోతి చిన్నారావు, వినోద్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్..

**చేతుల మీదుగా..అన్న సమారాధన కార్యక్రమాలు**





**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

జీవీఎంసీ 89వ వార్డు, చంద్ర నగర్ గణేష్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధ వినాయక మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దొడ్డి కిరణ్ చేతుల మీదుగా15 వందలమందికి అన్నసంతర్పణ ప్రారంభించారు. ఈ కార్యక్రంలో త్రినాధ్, మోహన్, అజయ్, గణేష్, పి కిరణ్, గౌరీ, సాయి, సమతా, రాజేష్, ఉపేంద్ర, లావా కుమార్, ఆటో ప్రకేష్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ఇదే వార్డు, కొత్తపాలెం, ఎర్ర చెరువు రజకుల కాలనీలో గౌరీ పరమేశ్వర యుత ఆధ్వర్యంలో డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ 5 వేల మందికి అన్నసంతర్పణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, బుజ్జి ,సంత,గోవింద్, శ్రిను, బాచి, చందు, ప్రసాద్, సాహు, శ్రీను, మధు, వర్మ, తులసి, ఉమ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# విశాఖలో 3 రోజుల పాటు ఫిజీషియన్ల వార్షిక సదస్సులు

**-సదస్సులో ప్రసంగించనున్న 60 మంది ప్రముఖ వైద్యులు**
**-ఏడు రాష్ట్రాల నుంచి 1200 మందికి పైగా పాల్గొననున్న వైద్యులు**
**-ఏపీ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కే రాంబాబు**






**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

సౌత్ జోనల్, సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సు ఈనెల 20న విశాఖపట్నంలో ప్రారంభంకానున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు. విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు నగరంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరినాలో ఈ సదస్సు జరగనుందన్నారు. సౌత్ జోన్ ఫిజిషియన్ సదస్సు విశాఖలో జరగడం ఇదే మొదటిసారన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న 60 మందికి పైగా ప్రముఖ వైద్యులు ఈ మూడు రోజులు సదస్సులో ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పాటు లక్షదీవులు, పాండిచ్చేరి నుంచి 1,100 నుంచి 1200 మంది వైద్యులు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు.మూడు రోజులు పాటు నిర్వహించే ఈ సదస్సులో వైద్యులకు.. వైద్య విద్యార్థులకు వైద్య విధానంలో వచ్చిన మార్పులు, నూతన పద్ధతులు తదితర అంశాలు గురించి వివరిస్తారన్నారు. ఈ సదస్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు గోల్డ్ మెడళ్లు, అవార్డులు అందజేయనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సౌత్ జోన్ నుంచి ఏ ఐ జి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సెంథిల్ రాజప్ప, బెంగుళూర్ కి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సతీష్ చంద్ర తో పాటు పలు వైద్య విభాగంలో నిపుణులైన వైద్యులు హాజరుకానున్నారన్నారు.

# సుందరయ్య నగర్ లో భారీ అన్న సమారాధన

**పాల్గొన్న యువ నాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర**
**వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ముగిసిన నవరాత్రి మహోత్సవాలు**





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

తూర్పు నియోజకవర్గం 12వ వార్డు లీలాసుందరయ్యనగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సంబరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాపరుద్ర తెలియజేశారు అన్న సమారాధన లో అధిక సంఖ్యలో పరిసర ప్రాంతాల నుండి పాల్గొన ప్రజలు తీర్థప్రసాధన స్వీకరించారు. సుందరయ్య నగర్ కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు, నవరాత్రి కార్యక్రమాలు మొదటి నుంచి అనుపు కార్యక్రమం వరకు ఆర్థికంగా, వస్తురూపెనా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, సహకరించిన స్థానిక యువతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు లీలా సుందరయ్య నగర్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు తెలిపారు. శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమాలకు సహకరించారని,స్థానిక ప్రజలు నిర్వహించనునట్లు నిర్వాకం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మీ అప్పలరాజు. గాడి సత్యం. పత్రకొండ సురేష్, సంఘ కార్యదర్శి యడ్ల సత్యనారాయణ.గురజాపు వాసు, కంబె అప్పలరాజు, వివేక్ .సాయి, కార్తీక్, అనంత్, సూర్య, తరుణ్,కొండలరావు మరియు శ్రీ రోజా పెదలక్ష్మి. హారికఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యువతీ యువ కులను పార్ట్ టైమ్ జాబ్ టాస్కులు పేరుతో

# ఫేక్ బ్యాంకు అకౌంట్స్ టాస్క్ గేమ్ ఫ్రాడ్

**విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి**



**విశాఖ సిటీ పెన్ పవర్, అక్టోబర్ 18**

ఫేక్ బ్యాంకు అకౌంట్స్ టాస్క్ గేమ్ ఫ్రాడ్ కోసం బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్నా వ్యక్తి అరెస్ట్ విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు డా.కే. ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో, సైబర్ క్రైమ్ పోలీసు, విశాఖపట్నం వారు పార్ట్ టైం జాబ్ చేసుకోవచ్చని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి, టాస్క్ కంప్లీట్ చేస్తే మంచి డబ్బులు వస్తాయని నమ్మిం చి చిన్న చిన్న టాస్కులు ఇచ్చి తర్వాత ప్రీపెయిడ్ టాస్క్ అని చెప్పి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తున్న వారికి బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్న మరో వ్యక్తి ని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు. కేసు వివరాలోకి వెళితే నగరానికి చెందిన కొంతమంది యువతీ యువ కులను పార్ట్ టైమ్ జాబ్(టాస్కులు పేరుతో) వాట్సప్ లో ఒక నెంబర్ ౩91 7742912754 నుంచి మెసేజ్ వచ్చింది మీరు టాస్కులు ఆడితే చాలా డబ్బులు వస్తాయని చెప్పడంతో ఆసక్తి%రి%చూపించడంతో మొదట సింపుల్ టాస్క్ ఇచ్చి కొంత డబ్బులు వచ్చిన తరువాత వారికి కమిషన్ ఆశ చూపిస్తూ కమిషన్ బేస్డ్ టాస్క్ గేమ్స్ క్రింద వారిని రిక్రూట్ చేసుకునే విధంగా ఫేక్ వెబ్సైట్ డిజైన్ చేసి, టాస్కు అన్నీ కంప్లీట్ చేసిన సరే మేము చెప్పిన విధంగా మీరు చేయలేదు కాబట్టి ఇంకొన్ని టాస్క్ లు చేయాలి అని చెప్పి సుమారు 86,28,961/- డబ్బులు వేయించుకొని మోసం చేసిన సైబర్ నేరగాళ్ళు, తరువాత వారి చేతిలో మోసపోయానని గ్రహించి బాదితులు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గారు సాంకేతిక సహాయం తో దర్యాప్తు లో బాగంగా ముంబై కి వెళ్ళిన బృందం సభ్యులు మహారాష్ట, ముంబై కి చెందిన ఎకౌంటు సప్లయర్, ఎకౌంటు హోల్డర్ అయిన హితేన్ ప్రవెన్ చంద్ర చ్చెద ప్రవెన్ చంద్ర చ్చెద, సుకేష్ ముదన్న కొతియన్ ముదన్న కొతియన్ ను మహారాష్ట, లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించి, వారి నుంచి సేకరించిన సమాచారంతో సుదీప్ బబ్లు దత్త బబ్లు దత్త అను వ్యక్తిని మహారాష్ట్రలో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్ పై రిమాండ్ కి తరలించడం జరిగినది. తదుపరి విచారణలో ముద్దాయిని పోలీస్ వారి కస్టడీ కి తీసుకొని విచారించగా, వారి దర్యాప్తులో ముద్దాయి సుదీప్, పోలీస్ వారికి తను సేకరించిన బ్యాంకు అకౌంట్స్ ను తన స్నేహితుడు అయిన జిత్తు ద్వారా ఈ బ్యాంకు ఖాతా సప్లై లో కేంద్ర బిందువు అయిన బాల అలియాస్ బాలాజీ తేవర్ మరియు చింతా యాదవ్ అను వ్యక్తులకు అందించి వారి వద్ద నుంచి భారి మొత్తంలో డబ్బులను తీసుకొని, దానిలో కొంత మొతాన్ని అకౌంట్ హోల్డర్ కి ఇచ్చేవారు. ఇలా సుదీప్ చాల మందికి డబ్బుని ఇచ్చి వారి వద్ద నుంచి బ్యాంకు ఖాతాను తెరాడని కావాల్సిన వివరాలను తీసుకొనేవాడు. ఇలా సుదీప్ ఇప్పటి వరకు దాదాపు 20 మంది నుంచి సేకరించిన వివరాలతో పలు ప్రముఖ బ్యాంకుల మేనేజర్ లతో తనకు ఉన్న సత్సంభందలతో వారికి బ్యాంకు ఖాతాలను త్వరగా తెరిపించి వాటిని బాలాజీ తేవర్ మరియు చింతా యాదవ్ లకు అందించి అతి ద్వారా టాస్క్ గేమ్ ల పేరుతో ప్రజలను మోసగించి వారిని సైబర్ క్రైమ్ భాదితులుగా చేయుచున్నారు. ప్రస్తుతం బాలాజీ తేవర్ ను మహారాష్ట్ర పొలిసు వారి అరెస్ట్ చెయ్యగా, చింతా యాదవ్ పరారిలో ఉన్నాడు. హెచ్చరిక: ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, యాక్సెప్ట్ చేసిన ఎడల మనకి అధిక డబ్బు ఆశ చూపించి మన వద్ద నుండి సేవింగ్ బ్యాంక్ అకౌంట్ లేదా కరెంట్ బ్యాంక్ అకౌంట్ తీసుకుని వారు సైబర్ నేరాలకు ఉప యోగించడం వలన మిమ్మల్ని సైబర్ క్రైమ్ పోలీసులు సైబర్ క్రైమ్ నేరాల్లో అరెస్ట్ చేయడం జరుగుతుంది. కావున ఎవరైనా మిల్ ఖాతాలు సప్లై చేసిన ఎడల వారిపై చట్టపరమైన చర్య లు తీసుకోబడతా యని మరియు అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియ ని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియ ని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసు వారు పేర్కొ న్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617 917 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దీపిక

**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అన్నసంతర్పణ కార్యక్రమం**







**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకునికి అనకాపల్లి జిల్లా ఎస్పీ దీపికా ఐపిఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో బి.శారద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలో పాల్గొని సిబ్బందికి అన్న సమారాధన ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధనలో ఎస్పీ స్వయంగా సిబ్బందికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్ మరియు ఎల్.మోహన్ రావులు, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ వెంకట చిట్టి, ఎస్.బి., డీ.సీ.ఆర్.బీ., పోలీస్ కంట్రోల్ రూం, ఐ.టీ కోర్ టీం మరియు సూపరింటెండెంట్లు కుమార్, నిర్మల, వరలక్ష్మి, కార్యాలయ యూనియన్ ప్రెసిడెంట్ అప్పలరాజు మరియు పోలీసు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## వినాయక గుడిలో భారీ అన్న సమారాధన



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని వినాయక గర్భగుడిలో బుధవారం భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామం నుండే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా గురువారం భారీ ఎత్తున వినాయక నిమజ్జన ఊరేగింపు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు అనిశెట్టి రమణ, ఫోటోలు బుజ్జి, గూడెపు శేషు, చింతల సుబ్రహ్మణ్యం, చిన్ని, బగ్గు దుర్గాప్రసాద్, అనిశెట్టి జనార్ధన్, గల్లా రాజా, గల్లా హరీష్ తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మాతృభాష విద్య బోధకులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

**పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 18**

కువి కుండ ఆదివాసి ఒరియా మాతృభాష విద్య బోధకులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు . ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని, బడ్జెట్ కేటాయించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం బాధాకరమని అన్నారు. చాలీచాలని వేతనాలతో సుమారు 721 మంది విద్యాబోధకులు సతమతమవుతున్నారన్నారు. మాతృభాషలో విద్య బోధించడం వలన విద్యార్థుల శాతం పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వారికి గౌరవ వేతనంగా ఇచ్చే 5000 రూపాయలతో జీవనం సాగించటానికి ఇబ్బంది పడుతున్నారని, ఆ జీతాన్ని కూడా నిలుపుదల చేయటం విడ్డూరంగా ఉందని, ఆ జీతాలతోనే వారు తమ జీవనాన్ని, తమ కుటుంబాన్ని పోషించుకోవాలని అన్నారు. విద్యా వాలంటీర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే వేతనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.